క్లుప్తంగా

వందశాతం పన్ను వసూలు చేయండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ మునిస్వామి

అమరాపురం: గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో కార్యదర్శులు వందశాతం పన్ను వసూలు చేయాలని ఎంపీడీఓ మునిస్వామి తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయం కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీల వారీగా పన్ను వసూలు ఏవిధంగా ఉంది? ఎంతశాతం పూర్తి చేశారు? తదితర వాటిని కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఇంటి, కుళాయి, తదితర వాటిని తప్పక పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ సుధాకర, కార్యదర్శులు ఉన్నారు.

నేడు వేరుశనగ విత్తన పంపిణీ

లేపాక్షి: లేపాక్షిలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి వేరుశనగ విత్తన కాయ పంపిణీ చేస్తామని వ్యవసాయాధికారి శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ఆర్‌బీకే కేంద్రాల్లో సుమారు 1006 క్వింటాళ్ల వేరుశనగ రైతులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

ఆలయ హుండీ కానుకల లెక్కింపు



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న అధికారులు

లేపాక్షి: లేపాక్షిలోని వీరభద్రస్వామి దేవాలయంలో మంగళవారం దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ నరసింహరాజులు పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, దేవాదాయశాఖ సిబ్బంది హుండీ కానుకలను లెక్కించారు. 68 రోజులకుగాను రూ.1.23 లక్షల ఆదాయం వచ్చిందని ఈఓ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామచంద్రరావు, భక్తాదులు పాల్గొన్నారు.

మడకశిరకు చేరిన 54,384 పాఠ్యపుస్తకాలు



మడకశిర: మడకశిర మండలానికి 54,384 పాఠ్య పుస్తకాలు వచ్చినట్లు ఎంఈఓ భాస్కర్ తెలిపారు. ఈ పుస్తకాలను ఉపాధ్యాయ భవనంలో భద్రపరిచామన్నారు. మండలానికి ఈ ఏడాది 98,643 పాఠ్య పుస్తకాలు 1వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు అవసరమని చెప్పారు. ప్రస్తుతం 54,384 పుస్తకాలు వచ్చాయని, ఇంకా 40 శాతం పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉందన్నారు. పుస్తకాలను జగనన్న విద్యా కానుక కిట్లతో పాటు పాఠశాలలు ప్రారంభం రోజే అందిస్తామని తెలిపారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం



క్రీడాకారులతో పీడీ ప్రకాష్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్

పరిగి: మండల కేంద్రమైన పరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వేసవి క్రీడా ఉచిత శిక్షణ శిబిరం మంగళవారం ముగిసింది. హ్యాండ్ బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్ తదితర క్రీడా విభాగాల్లో 24 మంది బాలురు, 20 మంది బాలికలకు శిక్షణ ఇచ్చారు. పాఠశాల పీడీ ప్రకాష్‌రెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయుడు శ్రవణ్‌కుమార్, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మంటపం నిర్మాణానికి విరాళం



రూ.5 లక్షలను విరాళంగా అందిస్తున్న బండి మైత్రమ్మ, బండి రంగప్ప దంపతులు

రొళ్ల: మండలంలోని కాల్వేపల్లి గ్రామంలో వెలసిన రంగనాథస్వామి ఆలయం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్నట్లు కళ్యాణ మంటపం నిర్మాణానికి మంగళవారం సాయంత్రం హెచ్‌టీ హళ్లి గ్రామానికి చెందిన బండి మైత్రమ్మ, బండి రంగప్ప దంపతులు రూ.5 లక్షలు విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు.

అంబరాన్నంటిన సంబరం



మడకశిర: వైఎస్సార్‌సీపీ శ్రేణుల మధ్య కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



హిందూపురం: చౌళూరులో కేక్ కట్ చేస్తున్న మధుమతిరెడ్డి



పెనుకొండలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల బైక్ ర్యాలీ



అగళి: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలన పూర్తి
- అన్ని ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణుల వేడుకలు
- జయహో జగన్ నినాదాలతో ర్యాలీలు

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా నాలుగేళ్లు పూర్తిచేసుకోవడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో కేక్‌లు కట్ చేయడంతో పాటు ర్యాలీలు నిర్వహించారు.

హిందూపురం టౌన్: మరో 20 ఏళ్లు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా సాగుతారని వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడి దిగ్విజయంగా నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్ ఇంకా అన్ని పార్టీలు పొత్తులతో కలిసి వచ్చినా వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్ జగన్ సీఎం అవుతారని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. హిందూపురంలో గ్రూపు రాజకీయాలు లేకుండా ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుని సీఎంకు బహుమతిగా ఇస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగేంద్రబాబు, నాగేంద్రమ్మ, చిన్నమ్మ, రోషన్‌అలీ, సర్పంచ్ ఆనంద్, వైఎస్సార్‌సీపీ నాయకులు బసిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, మూర్తి, రాము, అశ్వర్థనారాయణ, బాబేనాయక్, ప్రభాకర్‌రెడ్డి, రాజారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, గిరీష్, మల్లేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలన పూర్తవడంతో మండల కేంద్రంలో ఎంపీపీ ఈరన్న ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజా ప్రతినిధులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, సింగిల్‌విండో అధ్యక్షుడు చిక్కన్న, రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ డైరెక్టర్ సుందర్ రాజు, వైస్.ఎంపీపీ కృష్ణమూర్తి, వలస, హలుకూరు, హేమావతి సర్పంచులు నాగమణి, హనుమక్క, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి కావడంతో మంగళవారం రొద్దంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ చంద్రశేఖర్ , వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, సాంస్కృతిక జిల్లా అధ్యక్షుడు మారుతిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఎస్ నారాయణరెడ్డి, రాజారెడ్డి, కేపీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: సీఎం జగన్ నాలుగేళ్ల పాలన పూర్తి చేసుకోవడంతో మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్పతో పాటు మండల ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పెనుకొండకు తరలివెళ్లారు.

మడకశిర (అగళి): ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసి నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం అగళిలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్‌కట్ చేసి పంచి పెట్టి సంబరాలు చేసుకున్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మహేంద్ర, డైరెక్టర్ చంద్రప్ప, ఎంపీపీ రేణుక, స్థానిక నాయకులు కామరాజు , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ భూతరాజు పేర్కొన్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచ్ యంజారేగౌడు, మండల సచివాలయ కన్వీనర్ కె.శివకుమార్, మండల బీసీ సెల్ కన్వీనర్ పాండు, రామచంద్ర, మంజు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాలుగేళ్ల పాలనను పూర్తి చేసుకోవడంతో మండల పరిధిలోని చౌళూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పంచిపెట్టారు. మధుమతిరెడ్డి మాట్లాడుతూ జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్నాయంటే ప్రజలకు ఎంత మేలు చేస్తున్నడో అందరికీ అర్థమవుతోందన్నారు. వైఎస్ జగన్ అంటేనే సంక్షేమానికి ట్రేడ్ మార్క్ అని కొనియాడారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, నారాయణరెడ్డి, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు హామీలను జనం నమ్మరు

మడకశిరరూరల్: అధికారం దక్కించుకునే ప్రయత్నంలో భాగంగా ప్రజలను మరోసారి మభ్యపెట్టడానికి టీడీపీ అధినేత చంద్రబాబు ఇచ్చిన మోసపూరిత హామీలను ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలోనే ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనేనన్నారు. పార్టీలకు అతీతంగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలను అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌కే మళ్లీ ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ నాలుగేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం మడకశిర విశ్రాంతి భవనంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి కేక్‌కట్ చేశారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ చంద్రబాబు ఏనాడూ ఇచ్చిన హామీలను అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. అధికారం కోసం మహానాడులో తప్పుడు హామీలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, కర్ణాటక రాష్ట్రంలోని పథకాలు కాపీ కొట్టి ప్రజలను మళ్లీ మోసగించే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, కోఆప్షన్ సభ్యులు కృష్ణమూర్తి, వక్కలిగ డైరెక్టర్లు నాగరాజు, అనిత, మాజీ ఎంపీటీసీ నాగేంద్ర, వైస్ ఎంపీపీలు మూర్తి, శ్రీరామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హిందూపురం: కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అమరాపురం: కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



రొద్దం: జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న ఎంపీపీ చంద్రశేఖర్



గోరంట్ల: బైక్ ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



గుడిబండ: కేక్‌కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు



రేపటి నుంచి రాగుల పంపిణీ

హిందూపురం టౌన్: పట్టణ, రూరల్‌లో రేషన్ కార్డుదారులకు జూన్ 1 నుంచి నాణ్యత కలిగిన ఫోర్టిఫైడ్ బియ్యంతో పాటు ఒక కేజీ రాగులను ఇంటింటికీ లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ ప్రసాద్ పేర్కొన్నారు. ఒక కేజీ రాగులను ఒకే కేజీ బియ్యంకు బదులుగా ఉచితంగా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా జ్యోతుల ఉత్సవం



అలంకరణలో కొల్హాపురి మహాలక్ష్మీదేవి

రొళ్ల: మండల పరిధిలోని కొడగార్లగుట్ట గ్రామ సమీపంలోని కర్ణాటక సరిహద్దు ప్రాంతం జీడీ పాళ్యంలో మంగళవారం ఘనంగా కొల్హాపురి మహాలక్ష్మీదేవి జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహించారు. బియ్యం పిండితో చేసిన జ్యోతులను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు.

యువతి అదృశ్యం

సోమందేపల్లి: మండల కేంద్రమైన సోమందేపల్లికి చెందిన భవ్య (21) రెండు రోజులుగా కనిపించడం లేదని తల్లిదండ్రులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటి వద్ద మగ్గం పనిచేసుకునే యువతిని ఓ యువకుడు మాయమాటలు చెప్పి తీసుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

వ్యక్తికి గాయాలు

రొళ్ల(అగళి): అగళి పట్టణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలోని జాతీయ రహదారిలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దివాకర్ అనే వ్యక్తి గాయపడ్డారు. ఎం ఎం పాళ్యం గ్రామానికి చెందిన దివాకర్ పని నిమిత్తం ద్విచక్ర వాహనంలో అగళి పట్టణాకి వెళ్లి తిరుగు ప్రయాణంలో స్వగ్రామానికి వస్తుండగా మార్గ మధ్యలో రహదారిని దాటుతుండగా శిర వైపు నుంచి బొలెరో వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టింది. స్థానికులు చికిత్స నిమిత్తం దివాకర్‌కు కర్ణాటక రాష్ట్రంలోని తుమకూరుకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లావణ్య తెలిపారు.

మెరుగైన సేవలు అందించండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: మడకశిర ప్రాంతీయ వైద్యశాలలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే తిప్పేస్వామి కోరారు. మంగళవారం ఆస్పత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశం ఎమ్మెల్యే తిప్పేస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో డీసీహెచ్ఎస్ తిప్పేంద్రనాయక్ పాల్గొన్నారు. ఆస్పత్రి అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్షించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిధుల వ్యయంపై ఆరా తీశారు. ఇంకా ఆస్పత్రిలో ఏఏ అభివృద్ధి పనులు చేయాలో తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగులకు నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకోరావాలని కోరారు. ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడి ఆస్పత్రి సమస్యలను పరిష్కారించడానికి కృషి చేస్తామని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ శిరేఖ, డాక్టర్లు, సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న దృశ్యం

హిందూపురం: సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిందని వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, లేపాక్షి మండల కన్వీనర్ నారాయణస్వామి అన్నారు. ప్రశాంత్ నగర్‌లోని ఎమ్మెల్సీ ఇక్బాల్ క్యాంప్ ఆఫీసు వద్ద జరిగిన కార్యక్రమంలో ఐదుగురు బాధితులకు మంజూరైన రూ.2.09 లక్షలను వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం అందజేశారు. పురుషోత్తంరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, సర్పంచ్ ఆదినారాయణ, మల్లేష్, ఏకశప్ప, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం



కౌన్సిల్ సమావేశం జరుగుతున్న దృశ్యం

పెనుకొండ రూరల్: పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం అత్యవసర కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. 19, 20 వార్డులకు చెందిన కోనాపురం గ్రామానికి నీటి తాగునీటి సమస్య, 4వ వార్డు రైల్వే బ్రిడ్జి నుంచి డీఎస్పీ బంగ్లా వరుకు తాగునీటి పైపులైన్, 13,15 వార్డులలో డ్రైనేజీ కాలువలు నిర్మాణాలను చేయనున్నట్లు చైర్మన్ ఉమర్ ఫరూఖ్, కమిషనర్ వంశీకృష్ణ తెలిపారు. అలాగే పట్టణంలోని ఊరివాకిలి ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో రూ.2 లక్షలతో పూల మార్కెట్ నిర్మించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. వైస్ చైర్మన్లు సునీల్, నందిని, కౌన్సిలర్లు రామాంజినేయులు, తయూబ్, సద్దాం, భాస్కర్ నాయక్, శేషాద్రి, పరిజియా, అంజిలి తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు కానిస్టేబుళ్ల బదిలీ

సోమందేపల్లి: మండల కేంద్రమైన సోమందేపల్లి పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లు బదిలీ అయినట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. లోకేష్ నాయక్ గుడిబండకు, హరి నల్లమడకు బదిలీ చేస్తూ ఎస్పీ మాధవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారన్నారు.

అర్హులందరికీ విత్తన కాయలు



హరేసముద్రం ఆర్బీకేలో విత్తన కాయలను పంపిణీ చేస్తున్న దృశ్యం

మడకశిరరూరల్: మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో మంగళవారం రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేశారు. మెళవాయిలో సర్పంచ్ రంగనాథ్, హరేసముద్రంలో మండల పరిషత్ వైస్ ఎంపీపీ మూర్తి, సర్పంచ్ కరియన్న విత్తన కాయల పంపిణీని ప్రారంభించారు.

రొళ్ల: రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరికీ విత్తన వేరుశనగ కాయలను అందిస్తామని వీఏఏ ప్రసన్న కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలో బీజీ హళ్లి, మల్లినమడుగు, హులికుంట, రత్నగిరి, గుడ్డగుర్కి, హొట్టేబెట్ట, కాకి, దొడ్డేరి ఆర్‌బీకేలో రెండో రోజు రిజిస్ట్రేషన్ చేసుకున్న 113 మంది రైతులకు 100 క్వింటాళ్ల విత్తన కాయలు పంపిణీ చేశారు.

సజావుగా కౌన్సిల్ మీట్

మడకశిర: మడకశిర మున్సిపాలిటీ పరిధిలో సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ మీట్ జరిగింది. ఈ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రధానంగా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అంతే కాకుండా పారిశుద్ధ్యం పనులను వార్డుల్లో విరివిగా చేపట్టాలని సూచించారు. పలు అంశాలకు కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. సమావేశంలో కమిషనర్ ప్రభాకర్‌రావు, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్‌చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, కౌన్సిలర్లు , కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీ ప్రారంభానికి చర్యలు



సీహెచ్‌సీని పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ తిప్పేంద్రనాయక్

రొళ్ల: మండల కేంద్రం రత్నగిరి ప్రధాన రోడ్డు పక్కన ఆరోగ్య కేంద్రం ఆవరణంలో నాడు-నేడు కింద రూ.1.65 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)ను డీసీహెచ్ఎస్ తిప్పేంద్రనాయక్ మంగళవారం పరిశీలించారు. తొలుత పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీహెచ్‌సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, రికార్డులు, ప్రసవం గదితో పాటు ఇతరాత్ర గదులను పరిశీలించారు. త్వరలోనే నూతన కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్‌కు సన్మానం

మడకశిరరూరల్: మండల పరిధిలోని కల్లుమర్రి సొంత గ్రామానికి మంగళవారం విచ్చేసిన రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ రవికిరణ్‌ను సర్పంచ్ గంగమ్మ, గ్రామ పెద్దలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధికి చేయడంతో పాటు పేద విద్యార్థుల చదువుకు తన వంతు సహకారం అందిస్తానని రవికిరణ్ తెలిపారు.

చిలమత్తూరు ఎంపీడీఓగా మునెప్ప

చిలమత్తూరు: ఎంపీడీఓగా మునెప్ప మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ముదిగుబ్బ మండల ఎంపీడీఓగా పనిచేస్తూ బదిలీపై చిలమత్తూరు వచ్చినట్లు మునెప్ప తెలిపారు. మండలాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

హిందూపురం టౌన్: సీఐటీయూ 54వ ఆవిర్భవ దినోత్సవాన్ని పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు జగదీష్, పట్టణ కార్యదర్శి నరసింహప్ప, నాయకులు రామకృష్ణ, మల్లికార్జున, ఆనంద్, రామాంజనప్ప, రామచంద్ర, మంజునాథ్, కృష్ణమూర్తి, చంద్ర, నారాయణ, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో వైఎస్సార్‌సీపీ బలపడాలి

- ముత్యాలమ్మ ఆలయంలో ఎమ్మెల్యే శంకరనారాయణ పూజలు

రామగిరి: ఉమ్మడి జిల్లాలో వైఎస్సార్‌సీపీ బలపడాలని శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు, పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణ కోరుకున్నారు. మంగళవారం మండలంలోని నసనకోట ముత్యాలమ్మ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ మహానాడులో ఆపార్టీ నాయకులు జగన్ నామస్మరణ చేస్తున్నారని, అందులో ఎంతసేపు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురించే చర్చ జరిగిందన్నారు. రాబోవు ఎన్నికల్లో బడుగుబలహీన వర్గాల పక్షపాతి అయిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైపే ప్రజలు మొగ్గుచూపుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ విజయఢంకా మోగిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కురుబ ముత్యాలప్ప, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఇక్బాల్‌కు అవకాశం ఇవ్వండి



మాట్లాడుతున్న ముతవల్లీలు, ముస్లిం మత పెద్దలు, మైనార్టీలు

హిందూపురం టౌన్: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా రిటైర్డ్ ఐపీఎస్, ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్‌కు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని జామియా మసీదు ముతవల్లీ నూరుల్లా, ముస్లీం మైనార్టీ పెద్దలు ఇబ్రహీం , వివిధ మసీదు ముతవల్లీలు, మైనార్టీలు కోరారు. మంగళవారం స్థానిక ఆర్‌పీజీటీ రోడ్డులోని అల్‌హిలాల్ ఈద్గా మైదానంలో వారు విలేకరులతో మాట్లాడారు. 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్ హిందూపురం అసెంబ్లీ స్థానాన్ని మైనార్టీలకు కేటాయించారని, అయితే తక్కువ సమయంతో గెలిపించుకోలేకపోయామన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి మైనార్టీలకే టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా ఇస్తామన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిని కలుస్తామని చెప్పారు. సమావేశంలో వివిధ మసీదుల ముతవల్లీలతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, మైనార్టీ కౌన్సిలర్లు, ముస్లీం మైనారీలు ఖలీం సాబ్, ఉస్మాన్ సాబ్, మన్సూర్, నజీర్, ఫైరోజ్, ముస్తఫా, ఇలియాజ్, హుమయూన్ తదితరులు పాల్గొన్నారు.

శుభ్రతపై దృష్టి సారించండి

హిందూపురం: పట్టణంలోని అన్నివార్డుల్లో శుభ్రతపై శానిటరీ సెక్రటరీలు ప్రత్యేక దృష్టిసారిస్తూ శుభ్రతకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. మంగళవారం కమిషనర్ చాంబర్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతివార్డుల్లో కాలువలు, రోడ్లు శుభ్రం చేయించే బాధ్యత కార్యదర్శులపై ఉందన్నారు.

నేడు ఇంటర్వ్యూలు

చిలమత్తూరు: వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మునెప్ప తెలిపారు. ఇటీవల పలగలపల్లిలో నాలుగు, మొరసలపల్లి ఒక్క వలంటీర్ పోస్టులకు ఖాళీలు ఏర్పడగా పలగలపల్లికి 8 మంది, మొరసలపల్లి కి ఒక్కరు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. అభ్యర్థులు ఉదయం 11 గంటలకు అర్హత పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు.